APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను

స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు

కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి,
వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో
పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు
మండల రిపోర్టర్స్ కావలెను.

స్ఫూర్తి పత్రిక Voice of Truth

గతంలో పత్రికా రంగంలో
పనిచేసిన అనుభవం వార్తలు
చక్కగా రాయగలిగే నైపుణ్యం గల
వారికి అవకాశం కలదు.

ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు.    కొత్త వారికి అవకాశం కలదు.

ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక : 105 | పేజీలు : 04 వెల రూ. 2/- | బుధవారం 10-06-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 105 | PAGES : 04 PRICE : 2 | WEDNESDAY 10 JUNE 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

## ఇరాన్‌పై మరిన్ని దాడులు చేయవద్దు



- అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ ఒంటరి అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిక
- ట్రంప్ ఒత్తిడితో ఇరాన్‌పై భారీ దాడులను విరమించుకున్న నెతన్యాహు
- లెబనాన్, ఇరాన్ సరిహద్దుల్లో క్షిపణి దాడుల అనంతరం తాత్కాలిక విరామం
- ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌తో అణు ఒప్పందానికి విఘాతం

ఇరాన్‌పై నిరంతరం దాడులు చేస్తూ ఉద్రిక్తతలు పెంచితే అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ ఒంటరిగా మిగిలిపోయే ప్రమాదం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జరిపిన ఫోన్ సంభాషణల్లో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## పీఓకేలో రక్తపాతం.. పాక్‌పై అంతర్జాతీయ చర్యలు తీసుకోవాలి: భారత్

- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో చెలరేగిన హింస.. 30 మంది మృతి
- చౌకగా పిండి, విద్యుత్ కోరుతూ ప్రజల ఆందోళనలు
- ఘటనను తీవ్రంగా ఖండించిన భారత్
- పాక్‌ను అంతర్జాతీయ సమాజం నిలదీయాలని పిలుపు
- ప్రజలపై పాక్ బలగాల ఊచకోత అని ఆరోపణలు




పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని రావల్‌కోట్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘర్షణల్లో పౌరులు మరణించడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. మిగతా 2లో

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చిలకలూరిపేటలో మాల్ కబ్జా



- రెండేళ్లుగా ఎన్నారై కుటుంబానికి వేధింపులు
- అప్పుల పేరుతో రెండేళ్లుగా వేధించి మూతపడేలా చేశాడు
- రూ. 90 లక్షలకు నాలుగేళ్లకు రూ. 7.50 కోట్లు కట్టాలట
- అయినా చెల్లించడానికి ముందుకొచ్చినా ఒప్పుకోవడం లేదు
- ఎలాగైనా మాల్ ని దక్కించుకోవడమే ఎమ్మెల్యే అజెండా

అవసరాల కోసం ఒక ఎన్నారై చేసిన అప్పులను ఆసరాగా చేసుకుని తన మనుషుల ద్వారా చిలకలూరిపేటలో ఉన్న మాల్‌ని కాజేయాలనే కుట్రకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెరదీశాడని వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీ పార్వతి ఆరోపించారు. మిగతా 2లో

## అందరి పోరాటంతోనే స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం

- ప్రమాదంపై కమిటీ నివేదిక తర్వాత చర్యలని వెల్లడి
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, శాశ్వత ఉద్యోగం హామీ
- కేంద్ర మంత్రి కుమారస్వామి, రాష్ట్ర మంత్రి లోకేష్ పరామర్శ
- ప్రమాద కారణాలపై ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- ఉక్కు కర్మాగారాన్ని కాపాడాలంటూ ఆసుపత్రిలో క్షతగాత్రుడి విజ్ఞప్తి
- కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశం
- ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు మంత్రి లోకేశ్ భరోసా

'మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి'.. క్షతగాత్రుడి మాటలతో కదిలిపోయాను

విశాఖలో మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించిన లోకేష్

ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ



విశాఖ స్టీల్ ప్లాంట్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు, క్షతగాత్రులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. బాధితులను పరామర్శించిన అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న భరోసాను వివరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, కాంట్రాక్ట్ లేదా పర్మనెంట్ అనే తేడా లేకుండా మృతుల కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు.కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్రకటించిన వివరాలను లోకేష్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తరపున అదనంగా రూ.25 లక్షల మిగతా 2లో

## 12 ఏళ్ల ప్రధాని శ్రీ మోడీ నాయకత్వంలో నవ భారతం

ప్రధానిగా రికార్డు దేశ ప్రజల విశ్వాసానికి ప్రతీక
సమర్థ నాయకత్వంతో దేశ గతిని మార్చిన శ్రీ మోడీ
ప్రధాని మోడీ రికార్డు దేశానికి హితమన్న వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్
2014 లోక్ సభ ఎన్నికలకు ముందు కొన్నేళ్లుగా దేశంలో నెలకొన్న అస్తవ్యస్థ పరిస్థితుల వల్ల నైరాశ్యానికి గురై సమర్థవంతమైన నాయకుని కోసం ఉవ్విళ్లూరిన ప్రజలు శ్రీ నరేంద్ర మోడీని స్పష్టమైన మెజారిటీతో ప్రధానిగా ఎన్నుకున్నారని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గుర్తు చేశారు



ఎన్నికైన ప్రధాన మంత్రుల్లో అత్యధిక కాలం పదవిలో ఉన్న ప్రధానిగా శ్రీ నరేంద్ర మోడీ బుధవారంనాడు రికార్డు నెలకొల్పడం నవ భారత ఆవిష్కరణకు శుభ సూచకమని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. మే 26, 2014న ప్రధానిగా ప్రమాణం స్వీకారం చేసిన మోడీ రేపటికి (బుధవారం) ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకోనున్నారు. ఇప్పటి వరకు దేశ ప్రధానులుగా చేసిన 11 మందిలో మొదటి ప్రధాని స్వర్గీయ నెహ్రూ 4,398 రోజులు పదవిలో ఉన్నారు.గత పన్నెండేళ్లలో ప్రధాని శ్రీ మోడీ నాయకత్వంలో దేశంలో పలు మిగతా 2లో

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర విచారం
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- గాయపడిన వారికి రూ. 50 వేల ఆర్థిక సహాయం
- ప్రధాని జాతీయ సహాయ నిధి నుంచి పరిహారం చెల్లింపు మిగతా 2లో

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే ప్రమాదాలు

బాధితులు కోరుతున్న పరిహారం ఇవ్వాలి

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోవడం బాధాకరమన్న బొత్స
- మృతుల కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్
- కార్మికుల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం: బొత్స



విశాఖ స్టీల్ ప్లాంట్ ఘోర ప్రమాదంలో గాయపడి కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిగతా 2లో

## వైసీపీ విష ప్రచారాలను రైతులు నమ్మొద్దు.. దుష్ప్రచారం చేస్తే జైలుకే

ప్రభుత్వం రైతుల పక్షానే నిలుస్తుంది.

- తోతపూరి మామిడి రైతులను తప్పుదోవ పట్టిస్తూ వైసీపీ అనుబంధ సోషల్ మీడియా వర్గాలు, కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు చేస్తున్న విష ప్రచారాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- మామిడి కొనుగోళ్లు, పల్ప్ పరిశ్రమలకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా వేదికల్లో అసత్యాలు ప్రచారం చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.



తోతపూరి మామిడి రైతులను తప్పుదోవ పట్టిస్తూ వైసీపీ అనుబంధ సోషల్ మీడియా వర్గాలు, కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు చేస్తున్న విష ప్రచారాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మిగతా 2లో

## గోదావరి కాలుష్యంపై పవన్ స్పందన అభినందనీయం



- గోదావరి ప్రక్షాళనకు కేంద్రం ఏడాదికి రూ. 400 కోట్లు కేటాయించిందన్న వీర్రాజు
- పుష్కరాల నేపథ్యంలో 290 గ్రామాలను అభివృద్ధి చేయాల్సి ఉందని వ్యాఖ్య
- ఆంధ్ర పేపర్ మిల్లుకి నోటీసులు ఇవ్వాలని పవన్ ఆదేశించడంపై హర్షం

గోదావరి కాలుష్యంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించిన తీరు అభినందనీయమని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గోదావరిని కాలుష్యం నుంచి కాపాడేందుకు ఆంధ్రా పేపర్ మిల్, మిగతా 2లో

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

- నిపుణుల కమిటీ ఇచ్చే ని నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు
- త్వరలో కార్మికుల సమస్యలపె సమావేశం నిర్వహిస్తానని వెల్లడి
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదం.. ఆర్థిక సాయం వివరాలు ప్రకటించిన పవన్ కల్యాణ్
- కళ్ల ముందే కలుషితమవుతుంటే ఇన్నాళ్లు ఏం చేశారు?
- అధికారులను నిలదీసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- తీవ్రంగా కలుషితమైనట్టు ల్యాబ్ నివేదికలో వెల్లడి
- జిల్లా అధికారులతో పవన్ అత్యవసర సమీక్ష
- సాయం కోసం కేంద్రంతో మాట్లాడతానని వెల్లడి
- ఆంధ్రా పేపర్‌మిల్లుకు నోటీసుల జారీకి ఆదేశం
- నగరపాలక సంస్థ, పీసీబీ అధికారులకు కూడా..
- విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద స్థలాన్ని పవన్ పరిశీలన

కిమ్స్ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన డిప్యూటీ సీఎం



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విశాఖకు చేరుకున్న ఆయన కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులను స్వయంగా అడిగి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. అనంతరం స్టీల్ ప్లాంట్‌లోని ప్రమాద స్థలాన్ని పరిశీలించి యాజమాన్యం, ఉన్నతాధికారులతో మాట్లాడారు.ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం మిగతా 2లో

## నారా లోకేశ్ నియంతలా వ్యవహరిస్తున్నారు



- స్టీల్ ప్లాంట్ బాధిత కుటుంబాలకు కోటి చొప్పున పరిహారం ఇవ్వాలన్న అమర్‌నాథ్
- కార్మిక సంఘాలను బెదిరించే ధోరణిలో లోకేశ్ మాట్లాడారని విమర్శ
- ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ తనూజ రాణి డిమాండ్ మిగతా 2లో

# ఇరాన్‌పై మరిన్ని దాడులు చేయవద్దు

ఇరాన్‌తో అణు ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి వాషింగ్టన్ ప్రయత్నిస్తున్న తరుణంలో, ఇజ్రాయెల్ జరుపుతున్న సైనిక దాడులు అమెరికా వ్యూహాలకు అడ్డంకిగా మారడమే ఈ హెచ్చరికకు ప్రధాన కారణం.గత వారాంతంలో లెబనాన్‌లోని హిజ్బుల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడులకు ప్రతీకారంగా.. ఇరాన్ దాదాపు 30 బాలిస్టిక్ క్షిపణులను ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించింది. దీనికి బదులుగా ఇజ్రాయెల్ కూడా ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, పెట్రోకెమికల్ కేంద్రాలపై దాడులు చేసింది. అయితే, ట్రంప్ జోక్యంతో ఇరుదేశాలు ప్రస్తుతానికి దాడులను నిలిపివేశాయి. ఇరాన్‌పై మరింత పెద్ద ఎత్తున దాడులు చేయాలన్న నెతన్యాహు ప్రణాళికను.. ట్రంప్ జోక్యం చేసుకుని విరమింపజేశారు."బీబీ (నెతన్యాహు), నువ్వు జాగ్రత్తగా ఉండాలి.. లేకపోతే త్వరలోనే నువ్వు ఒంటరిగా పోరాడాల్సి వస్తుంది" అని తాను హెచ్చరించినట్లు ట్రంప్ స్వయంగా వెల్లడించారు. ఇరుపక్షాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నందున ఇక యుద్ధాన్ని ఆపాలని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు నెతన్యాహు మాత్రం తమ సరిహద్దు రక్షణ కోసం, ఇరాన్ అణు సామర్థ్యాన్ని దెబ్బతీయడానికి ఈ దాడులు తప్పనిసరని సమర్థించుకున్నారు. అమెరికా రక్షణ దళాలు ఇరాన్ క్షిపణులను అడ్డుకోవడంలో సహాయపడినప్పటికీ, ఇజ్రాయెల్ చేస్తున్న ఎదురు దాడుల్లో మాత్రం నేరుగా పాల్గొనలేదు.

# పీఓకేలో రక్తపాతం.. పాక్‌పై అంతర్జాతీయ చర్యలు తీసుకోవాలి: భారత్

నిరసనకారులపై పాకిస్థాన్ సాగించిన అణచివేత చర్యలకు గానూ, ఆ దేశాన్ని అంతర్జాతీయ సమాజం జవాబుదారీని చేయాలని ఆశిస్తున్నట్లు భారత్ మంగళవారం పేర్కొంది.జూన్ 7, 8 తేదీల్లో రావల్‌కోట్‌లో భద్రతా బలగాలకు, జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) మద్దతుదారులకు మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగాయి. ఈ హింసాకాండలో ఆరుగురు నిరసనకారులు, నలుగురు పోలీసులు, ఒక సామాన్య పౌరుడితో సహా 30 మంది మరణించగా, 200 మందికి పైగా గాయపడ్డారు.సరసమైన ధరలకు గోధుమ పిండి, విద్యుత్ సరఫరా చేయాలని, రాజకీయ హక్కులు కల్పించడంతో పాటు తమ ప్రాంతంపై చూపుతున్న వివక్షను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ జేఏఏసీ అనే పౌర సమాజ కూటమి ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే నిరసనలు ఉద్రిక్తంగా మారి హింసకు దారితీశాయి. నిరసనకారులే ముందుగా కాల్పులు జరిపారని, అందుకే తాము ఆత్మరక్షణ కోసం స్పందించాల్సి వచ్చిందని పాకిస్థాన్ అధికారులు చెబుతున్నారు. అయితే, భద్రతా బలగాలే తమపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి ఊచకోతకు పాల్పడ్డాయని జేఏఏసీ నేతలు ఆరోపిస్తున్నారు.సోషల్ మీడియాలో మృతుల సంఖ్య 150 నుంచి 200 వరకు ఉండవచ్చని వదంతులు వ్యాపిస్తున్నప్పటికీ, ప్రభుత్వం కమ్యూనికేషన్ వ్యవస్థలపై ఆంక్షలు విధించడంతో వాస్తవాలను ధృవీకరించడం కష్టంగా మారింది. ఈ ఘటనపై బ్రిటన్‌లోని ప్రవాస కశ్మీరీలు పాకిస్థాన్ కాన్సులేట్ వద్ద నిరసనలు చేపట్టారు. ప్రస్తుతం పీఓకేలో బంద్ కొనసాగుతుండగా, ముజఫరాబాద్, భీంబర్, మీర్‌పూర్ వంటి ప్రాంతాల్లో పరిస్థితులు ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నాయి.

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చిలకలూరిపేటలో మాల్ కబ్జా

తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె బాధితుడి భార్య కృష్ణప్రియతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఆ ఎన్నారై తన గెలుపు కోసం పనిచేసిన టీడీపీ కార్యకర్త అని తెలిసి కూడా ఎమ్మెల్యే ఈ దౌర్జన్యానికి పాల్పడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఎన్నారైల ఆస్తులను కాజేస్తుంటే ఏ ధైర్యంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తారని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కరోనా సమయంలో అప్పు చేస్తే నాలుళ్లపాటు దాని గురించి అడగకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాల్‌ని చేజిక్కించుకోవాలనే కుట్రతో ఆ కుటుంబంపై వేధింపులు మొదలుపెట్టారని చెప్పారు. అందులో భాగంగా రైతుల నుంచి రూ.30 కోట్లు డబ్బులు తీసుకుని పారిపోయారంటూ విష ప్రచారం మొదలు పెట్టారని, మాల్ ముందు టెంట్లు వేసి ఎవరూ లోపలికి ప్రవేశించకుండా చేసి మూతపడే వరకు తీసుకొచ్చారని మండిపడ్డారు. దీంతో ఎన్నారై మురళీమోహన్ భార్య కృష్ణప్రియ అమెరికా నుంచి వచ్చి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గారిని కలిసి న్యాయం చేయాలని అభ్యర్థించినట్టు వెల్లడించారు. ఆమె బాధలను విన్న జగన్ పార్టీ లీగల్ సెల్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారని చెప్పారు. మాల్‌ని తమకు హ్యాండోవర్ చేయాలని కోర్టు ఆదేశించినా పోలీసులు ఎమ్మెల్యేతో కుమ్మక్కై తమకు న్యాయం చేయడం లేదని బాధితురాలు కృష్ణప్రియ ఆరోపించారు. నాలుగేళ్ల క్రితం రూ. 90 లక్షలు అప్పు చేస్తే ఏ లెక్కన ఇప్పుడు ఏడున్నర కోట్లు అవుతుందని ఆమె ప్రశ్నించారు. అయినా ఆ డబ్బును చెల్లించడానికి తాము ముందుకొచ్చినా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాత్రం ఒప్పుకోవడం లేదని, ఎలాగైనా ఆ మాల్‌ను దక్కించుకోవాలని కుట్రలు చేస్తున్నాడని కన్నీరుమున్నీరయ్యారు. వైయస్ జగన్ గారిని కలిసిన తర్వాత ఆయనిచ్చిన హామీతో కొంచెం రిలీఫ్‌గా ఉందని ఆమె మీడియాకు వివరించారు. కూటమి ప్రభుత్వ అరాచకాలు చూస్తుంటే నీచనికృష్టంతో భూమి మొత్తం నిండిపోయిందన్న శ్రీశ్రీ రచనలు గుర్తుకొస్తున్నాయి. కబ్జాలు, దోపిడీలు, దౌర్జన్యాలు,అవినీతి చేస్తున్న అరాచక శక్తులకు చంద్రబాబు, లోకేష్ మాకా నాయకులుగా వ్యవహరిస్తున్నారు. ఈ దగాకోరు ప్రభుత్వం ఎప్పుడెప్పుడు దిగిపోతుందా అని ప్రజలంతా కళ్లల్లో ఒత్తులేసుకుని ఎదురు చూస్తున్నారు. కంచే చేను మేసినట్టుగా మంత్రులు, ఎమ్మెల్యేలే స్థలాలు కబ్జా చేసేస్తుంటే బాధితులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితులు కనిపిస్తున్నాయి. టీడీపీ నాయకుల కబ్జాలకు సొంత పార్టీ కార్యకర్తలు కూడా అతీతం కాదనే స్థాయికి వారి అరాచకాలు పరాకాష్టకు చేరుకున్నాయి. మధ్యతరగతి రైతు కుటుంబానికి చెందిన మురళీమోహన్, కృష్ణప్రియ అనే ఎన్నారై దంపతులు అమెరికాలో ఉద్యోగం చేసి కష్టపడి కూడబెట్టిన డబ్బుతోపాటు అప్పు చేసి చిలకలూరిపేటలో ఒక మాల్ నిర్మించుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మనుషులు దాన్ని ఆక్రమించుకుని అందులోకి వారిని వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. ఆ మాల్‌ను మురళీమోహన్ కుటుంబానికే అప్పజెప్పాలని కోర్టు పోలీసులను ఆదేశించినా పట్టించుకోవడం లేదు. కోర్టు విలువను ఆఖరికి జడ్జీలను సైతం లెక్కచేయనంత అహంకారంతో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేస్తున్న కుట్రలకు పోలీసులు వంతపాడటం హేయం. దీంతో ఆ కుటుంబం నుంచి బాధితురాలు కృష్ణప్రియ అమెరికా నుంచి వచ్చి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గారిని కలిసి తన కష్టం చెప్పుకున్నారు. వైయస్సార్సీపీ తరఫున న్యాయపరంగా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. 20 ఏళ్లుగా అమెరికాలో ఉద్యోగం చేసి పైసాపైసా కూడబెట్టి చిలకలూరిపేటలో ఒక మాల్ నిర్మించుకున్నారు. అందులో అత్యాధునిక టెక్నాలజీతో రెండు థియేటర్లు, బాంకెట్ హాల్, ఎలక్ట్రానిక్ స్టోర్ ఏర్పాటు చేశారు. కోవిడ్ సమయంలో బిజినెస్ లేని కారణంగా రూ.90 లక్షలు అప్పులు చేశారు. దాన్ని అడ్డం పెట్టుకుని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండేళ్లుగా మాల్‌ను పూర్తిగా మూతపడేలా చేశారు. రూ.90 లక్షల అప్పులు చేస్తే ఏడున్నర కోట్లు తీసుకుని పారిపోయారంటూ మా మామగారి ఫొటోలతో పాంప్లెట్లు ప్రింట్ చేసి ఊరంతా పంచి పెట్టి మా పరువును రోడ్డున పడేలా చేశారు. అంతటికంటే రైతుల సొమ్ము రూ.30 కోట్లు కాజేశామంటూ ఫేక్ ప్రచారం మొదలుపెట్టారు. మమ్మల్ని స్వేచ్ఛగా బిజినెస్ చేసుకోనివ్వాలని కోర్టు ఆర్డర్ ఇచ్చినా పట్టించుకోవడం లేదు. ఇద్దరు కానిస్టేబుళ్లు అక్కడకొచ్చి కూర్చుంటారు. తమ కళ్ల ముందు దౌర్జన్యాలు కనిపిస్తున్నా తమకేం సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారు. జనం థియేటర్లకు, మాల్ కి రాకుండా రోడ్డుపై టెంట్ ఏర్పాటు చేసి గుంపులుగా రౌడీలను మోహరించి అడ్డుకుంటున్నారు. సీసీ కెమెరాలను పగలగొట్టినా పోలీసులు పట్టించుకోలేదు. కూటమి పాలనలో సొంత ఊరిలో కూడా మా కుటుంబానికి రక్షణ లేదు.

## గోదావరి కాలుష్యంపై పవన్ స్పందన అభినందనీయం

రాజమండ్రి నగరపాలక సంస్థ అధికారులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని పవన్ ఆదేశించడాన్నారు. పేపర్ మిల్ కాలుష్యం కోసం మాట్లాడితే బ్లాక్ మెయిల్ చేస్తారనే వాదన ఎప్పటి నుంచో ఉందని తెలిపారు. డైనమిక్ లీడర్ పవన్ కళ్యాణ్ పేపర్ మిల్ కాలుష్యం నివారణ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు.గోదావరి ప్రక్షాళనకు ఏడాదికి రూ.400 కోట్లు చొప్పున కేంద్రం ప్రకటించిందని వెల్లడించారు. రూ.100 కోట్లు నిధులు మంజూరు అయ్యాయన్నారు. గోదావరి పుష్కరాల కోసం 290 గ్రామాలను అభివృద్ధి చెయ్యాలని తెలిపారు. మునికూడలిలో ఘాట్ నిర్మాణం జరుగుతోందన్నారు. అత్యధిక కాలం ప్రధానిగా ఉన్న మోదీ పాలన స్ఫూర్తిగా ప్రధాన నగరాల్లో, పట్టణాల్లో ప్రధాని మోదీ పేరుతో పూజలు నిర్వహిస్తున్నామని సోము వీర్రాజు పేర్కొన్నారుగోదావరి నదిని కాలుష్యం నుంచి కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని ఏపీ బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. నది ప్రక్షాళన కోసం కేంద్రం ఏడాదికి రూ.400 కోట్ల చొప్పున నిధులు ప్రకటించిందని, అందులో ఇప్పటికే రూ.100 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. రాబోయే గోదావరి పుష్కరాల నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంతంలోని 290 గ్రామాలను అభివృద్ధి చేయాల్సి ఉందన్న ఆయన.. మునికూడలిలో ఘాట్ నిర్మాణం కూడా శరవేగంగా జరుగుతోందని తెలిపారు.ఇదే సమయంలో, గోదావరి నది కాలుష్యంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించిన తీరును సోము వీర్రాజు అభినందించారు. నదిని కాలుష్య కోరల నుంచి కాపాడేందుకు ఆంధ్ర పేపర్ మిల్లుతో పాటు రాజమండ్రి నగరపాలక సంస్థ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని పవన్ ఆదేశించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. గతంలో పేపర్ మిల్లు కాలుష్యంపై ఎవరు మాట్లాడినా బ్లాక్‌మెయిల్ చేస్తారనే వాదన ఉండేదని, కానీ ఒక డైనమిక్ లీడర్‌గా పవన్ కల్యాణ్ ఆ అడ్డంకులను అధిగమించి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు.దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలు అందిస్తున్న నరేంద్ర మోదీ పాలన స్ఫూర్తితోనే ఈ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని సోము వీర్రాజు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ప్రధాని మోదీ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## నారా లోకేశ్ నియంతలా వ్యవహరిస్తున్నారు

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ప్రమాదంపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కూటమి ప్రభుత్వంపై, ముఖ్యంగా మంత్రి నారా లోకేశ్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఏపీలో ప్రస్తుతం 'రెడ్‌బుక్' అరాచకం నడుస్తోందని... లోకేశ్ ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేజీహెచ్ వద్ద న్యాయం అడిగిన కార్మిక సంఘాలను లోకేశ్ తీవ్రంగా అవమానించారని, వారిని బెదిరించే ధోరణిలో మాట్లాడటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేసిన అమర్‌నాథ్.. స్టీల్ ప్లాంట్ బాధిత కుటుంబాలకు తక్షణమే రూ.1 కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.మరోవైపు, ఈ ఘోర ప్రమాదంపై అరకు వైసీపీ ఎంపీ తనూజ రాణి కూడా స్పందించారు. స్టీల్‌ప్లాంట్ ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ ప్రమాదం కేవలం భద్రతా వైఫల్యాల వల్లే జరిగిందా? అనే కోణంలో దర్యాప్తు జరగాలన్నారు.

# అందరి పోరాటంతోనే స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం

ఎక్స్‌గ్రేషియాను ప్రతి కుటుంబానికి అందిస్తున్నట్లు తెలిపారు. నిన్న రాత్రి ఘటనా స్థలాన్ని సందర్శించిన కుమారస్వామి, ఈ మేరకు హామీ ఇచ్చారని చెప్పారు. కుటుంబంలో చదువుకున్న వారికి పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వడంపై కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నిబంధనల గురించి ప్రస్తావించగా, "అవసరమైతే కేబినెట్‌కు తీసుకెళ్లైనా దీన్ని సాధిస్తాను, ఇది నా బాధ్యత" అని కుమారస్వామి స్పష్టం చేశారని లోకేష్ వివరించారు.ప్రభుత్వం కేవలం హామీలు ఇచ్చి చేతులు దులుపుకోదని, బాధితులకు శాశ్వతంగా అండగా నిలుస్తుందని లోకేష్ స్పష్టం చేశారు. "నిన్న సాయంత్రం 4:10 గంటలకు ప్రమాదం జరగగానే కలెక్టర్, సీపీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. హోం మంత్రి అనిత, ఎంపీ శ్రీభరత్, పల్లా శ్రీనివాస్ కూడా వచ్చారు. కేంద్ర మంత్రులు కుమారస్వామి, వర్మ కూడా వెంటనే స్పందించి పరిస్థితిని సమీక్షించారు. కుమారస్వామి గారు ఇచ్చిన ఆదేశాల మేరకు, ఈరోజు తేదీ మారేలోపే 8 మంది మృతుల కుటుంబాల అకౌంట్లలోకి తక్షణ సాయంగా రూ.25 లక్షలు జమ చేస్తాం. దీనితో పాటు పీఎఫ్, స్టీల్ ప్లాంట్ నిబంధనల ప్రకారం రావాల్సిన మిగతా పరిహారం కూడా త్వరలోనే అందిస్తాం" అని తెలిపారు.ప్రమాదం జరిగిన తీరుపై లోతైన దర్యాప్తు జరుగుతుందని లోకేష్ అన్నారు. "ఇది కింద నుంచి లీకవ్వలేదు, పైనుంచి పొంగలేదు. ద్రవ ఉక్కు బయటకు కక్కినట్లుగా ఉంది. దీని వెనుక కారణాలను నిగ్గు తేల్చేందుకు ముగ్గురు సీనియర్ అధికారులతో ఉన్నతస్థాయి కమిటీని వేశారు. వారు ఈరోజే విశాఖ వచ్చి కార్మికులతో మాట్లాడి నివేదిక సమర్పిస్తారు. నివేదిక ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయి" అని వివరించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరిగిన ఓ సంఘటనను లోకేష్ ఉద్వేగంగా పంచుకున్నారు. "గాయపడిన శ్రీనివాస్ అనే కార్మికుడిని పరామర్శిస్తే, ఆయన తన ఆరోగ్యం గురించి కాకుండా 'అయ్యా, మమ్మల్ని కాదు, దయచేసి విశాఖ ఉక్కును కాపాడండి. లక్షలాది కుటుంబాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి' అని వేడుకున్నాడు. ఆ మాటలు కార్మికులకు ఫ్యాక్టరీతో ఉన్న అనుబంధాన్ని తెలియజేశాయి. ఆయన మాటలు నన్ను కదిలించాయి" అని అన్నారు.గతంలో వాజ్‌పేయి, చంద్రబాబు హయాంలో రూ.15 వేల కోట్ల ప్యాకేజీతో ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకున్నామని గుర్తుచేశారు.

ఇప్పుడు కూడా కార్మికుల కుటుంబాలకు అదే విధంగా ఎన్డీయే ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఉత్తరాంధ్రకు రానున్న భారీ పెట్టుబడుల నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, యువతకు శిక్షణ ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని లోకేష్ హామీ ఇచ్చారు.రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి లోకేశ్ విశాఖపట్నంలో పర్యటించారు. స్టీల్ ప్లాంట్ అగ్నిప్రమాదంలో గాయపడి స్థానిక కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను ఆయన పరామర్శించారు. ప్రమాద బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ప్రమాదంలో గాయపడిన ఆర్. మల్లికార్జునరావు, గుడివాడ అర్జున అప్పారావు, బి. సత్యానందను మంత్రి లోకేశ్ పరామర్శించి, వారికి అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. అనంతరం బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని, అధైర్యపడవద్దని మంత్రి లోకేశ్ బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో మంత్రి లోకేశ్ వెంట కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, ఎంపీ శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. ఇవాళ ఆయన విశాఖ కేజీహెచ్‌కు వెళ్లి, బాధితుల కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని వారికి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ వెంట కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి సంధ్యారాణి, ఎంపీ శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, చింతకాయల విజయ్ తదితరులు ఉన్నారు.బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం మంత్రి లోకేశ్ మీడియాతో మాట్లాడారు. "బాధిత కుటుంబాలకు అండగా ఉండేందుకే కేంద్ర, రాష్ట్ర ఎన్డీయే ప్రభుత్వ ప్రతినిధులుగా ఇక్కడికి వచ్చాం. ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉంటాం. వారి కుటుంబాలకు జీవితాంతం తోడుగా నిలుస్తాం" అని హామీ ఇచ్చారు. ప్రమాదంపై ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక అందిన తర్వాత బాధ్యులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అందరం కలిసికట్టుగా పోరాడటం వల్లే స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోగలిగామని ఈ సందర్భంగా లోకేశ్ గుర్తుచేశారు. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ కూడా బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములు కారా? మన అభివృద్ధికి, మన ప్రజల అవసరాలు తీర్చేందుకు ఎందుకు ప్రయత్నించరు? ఎంతకాలం గుజరాత్‌కు గులాంలుగా ఉంటారు? ఈ నగరాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఇక్కడి ఎంపీలకు లేదా? నగర తాగునీటి అవసరాలకు గోదావరి, సింగూరు జలాలు, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్, మూసీ ప్రక్షాళనలకు అనుమతులు, నిధుల కోసం ఎందుకు పాటుపడరు?..' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.'మున్సిపల్ వార్డు ఎన్నికలకు సైతం మోదీ పేరు చెప్పి ఓట్లు అడుగుతారు. ఇక్కడి మన మోరీలో మురికి తీయాలంటే మోదీ వస్తారా? అందుబాటులో ఉండి పనులు చేసేవారిని, ఇక్కడి సమస్యలు తెలిపిన వారిని గెలిపిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయి..' అని అన్నారు. 'పదేపదే నేనేం చేశానని అడుగుతున్న వాళ్లు.. ప్రస్తుతం ఫామ్‌హౌస్‌లో ఉన్న కేసీఆర్ పదేళ్లలో, ప్రధాని మోదీ పన్నెండేళ్లలో ఏం చేశారో చెబితే.. గత రెండేళ్లలో నేనేం చేశానో చెబుతా. ఈ అంశంపై అసెంబ్లీలో నాలుగు రోజులు చర్చ పెడతాం. నేనేం చేశానో, ఏం ప్రణాళికలున్నాయో పీఏసీ చైర్మన్ గాంధీతోనే చెప్పిస్తా..' అని చెప్పారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మియాపూర్‌లో దాదాపు రూ.1,675 కోట్ల విలువైన..సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కార్యాలయ భవనం సహా వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. 'రాజకీయాలు, జెండాలు, అజెండాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వివక్ష, వితండవాదం లేకుండా ప్రతిపక్ష పార్టీలు ముందుకు రావాలి. 2009 ఎన్నికలకు ఆర్నెల్ల ముందు రాజకీయం చేద్దాం..

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

అందించనున్నట్లు ప్రకటించారు. గాయపడిన వారికి రూ. 10 లక్షల చొప్పున సాయం అందిస్తామని, వారి పూర్తి చికిత్స ఖర్చులను ఆర్.ఐ.ఎన్.ఎల్. భరిస్తుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగం కల్పిస్తామన్నారు. పదవీ విరమణ ప్రయోజనాల కింద రెగ్యులర్ ఉద్యోగులకు రూ. 1.72 కోట్లు, కాంట్రాక్టు ఉద్యోగులకు రూ. 45.75 లక్షలు అందుతాయని వివరించారు. మృతుల పిల్లల చదువులకు కూడా యాజమాన్యం సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.గత 30 ఏళ్లలో ఇలాంటి ఘోర దుర్ఘటన జరగలేదని పవన్ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన ముందు రోజు రాత్రి కూడా ప్లాంట్‌లో ఇలాంటి చిన్న సాంకేతిక లోపం తలెత్తిందని, అయితే రాత్రి వేళ కార్మికులు ఎవరూ లేకపోవడం వల్ల ఎవరికీ తెలియలేదని తన దృష్టికి తెచ్చారని ఆయన వివరించారు. ప్లాంట్‌లో భద్రతా ప్రమాణాలు, యంత్రాల ఆధునికీకరణపై దర్యాప్తు చేయడానికి ఒక ప్రత్యేక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని, వారి నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.స్టీల్ ప్లాంట్ కార్మికుల సమస్యలపై, వారి భద్రతపై త్వరలోనే ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి స్వయంగా కార్మికులతో మాట్లాడతానని పవన్ హామీ ఇచ్చారు. ఇలాంటి ఘోర ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం బాధపడి వదిలేయకుండా.. ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు యాజమాన్యం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పవిత్ర గోదావరి నది కళ్ల ముందే కలుషితమవుతుంటే ఇన్నాళ్లూ ఏం చేశారని అధికారులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మండిపడ్డారు. నది ప్రక్షాళనకు అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సాయం కోసం జలశక్తిశాఖ మంత్రితో ప్రత్యేకంగా మాట్లాడతానని చెప్పారు. రాజమండ్రిలోని కోటి లింగాల ఘాట్, నల్లా చానల్ పరిసరాల్లో గోదారి నీరు తీవ్రంగా కలుషితమై, మురికిగా మారినట్టు ల్యాబ్ పరీక్షల్లో తేలిందన్నారు. ఇందుకు కారణమైన ఆంధ్రా పేపర్ మిల్లు, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన రాజమండ్రి పీసీబీ అధికారులపైనా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. గత నెల 25న పవన్‌కల్యాణ్ బోటుపై వెళ్లి నదిలో కాలుష్యాన్ని పరిశీలించిన విషయం తెలిసిందే. గోదావరిలో నీటి కాలుష్యంపై ల్యాబ్ నివేదిక వచ్చిన నేపథ్యంలో సోమవారం మంగళగిరి నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కాలుష్య నియంత్రణ మండలి, తూర్పుగోదావరి జిల్లా ఉన్నతాధికారులతో అత్యవసరంగా సమీక్షించారు. కోటిలింగాల ఘాట్, నల్లా చానెల్ వద్ద కాలుష్యం ప్రమాదకర స్థాయిలో ఉందని కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వివరించారు. ఆ నీటి వల్ల ప్రజలు ఏ వ్యాధుల బారినపడతారని పవన్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కళ్ల ముందే నది కలుషితమవుతుంటే ఇన్ని రోజులుగా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోకుండా కాలయాపన చేశారని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న పరిశ్రమలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. 'నేను ఇటీవల రాజమహేంద్రవరం వచ్చినపుడు పేపర్ మిల్లు వ్యర్థ జలాలను పరిశీలించాను.అంత కాలుష్యం నదిలో కలుస్తుంటే ఎందుకు పట్టించుకోలేదు. పేపరు మిల్లు మూడు వేల మందికి ఉపాధి కల్పిస్తోందని చెబుతున్నారు. అలాగని 10 లక్షల మందికి హాని చేస్తారా? రాజకీయాల అడ్డంకులు సంగతి తర్వాత, ముందు నోటీసులు ఇవ్వాలి కదా? రసాయన వ్యర్థ జలాలను తూర్పు లంకలోని మళ్లలోకి పంపిస్తుంటే.. అక్కడ నమూనాలను ఎందుకు పరీక్ష చేయడం లేదు? అసలు ఆడిట్ ఉందా?' అని అసహనం వ్యక్తం చేశారు. మునిసిపల్ కార్పొరేషన్ కూడా ఇప్పటివరకూ ఎందుకు ఉదాసీనంగా ఉందని ప్రశ్నించారు. నల్లా చానెల్ నుంచి మురుగు నీటిని ఎస్టీపీకి పంపుతున్నామని.. ముంపు నీరు, మురుగు నీరు వెళ్లడానికి ఒకే మార్గం కావడంతో ఇబ్బంది ఉందని గుర్తించామని కలెక్టర్ చెప్పారు. అవసరమైన కసరత్తు చేసిన తర్వాత ఆరు చోట్ల ఎస్టీపీ (సీవేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్)లను ఏర్పాటు చేయడానికి నివేదిక సిద్ధం చేశామని, కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు సమకూర్చుకుంటే సమస్యను చాలావరకు పరిష్కరించవచ్చన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం స్పందిస్తూ.. తనకు ఆ వివరాలు ఇస్తే ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధుల విడుదలకు ప్రయత్నం చేస్తానని చెప్పారు. కాలుష్యం నుంచి గోదావరి నది బయట పడాల్సిందేనని స్పష్టం చేశారు. ల్యాబ్ నివేదిక ప్రకారం ఆ ఫ్యాక్టరీని తక్షణమే మూసివేయడానికి, ఉత్పత్తిని నిలిపివేయడానికి, భారీ జరిమానా విధించడానికి ప్రభుత్వానికి పూర్తి అధికారాలున్నాయని చెప్పారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కుట్రల వల్లే ప్రమాదాలు

బాధితులను వైసీపీ నేతలు బొత్స సత్యనారాయణ, కురసాల కన్నబాబు, కేకే రాజులతో కూడిన బృందం పరామర్శించింది. అనంతరం మీడియాతో బొత్స మాట్లాడుతూ... ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. బాధితులు కోరుతున్న పరిహారం గొంతెమ్మ కోరిక కాదని, ప్రభుత్వం వారి డిమాండ్లను తక్షణమే అంగీకరించాలని చెప్పారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి స్టీల్‌ప్లాంట్‌ను తమ తాబేదార్లకు కట్టబెట్టేందుకు, ప్రైవేటీకరణ చేసేందుకే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఈ కుట్రల వల్లే ప్లాంట్‌లో వరుస ప్రమాదాలు జరుగుతూ కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ఆరోపించారు.స్టీల్ ప్లాంట్ నుంచి సమర్థులైన, అనుభవజ్ఞులైన అధికారులను దొడ్డిదారిన బదిలీ చేయడం వల్లే ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుందని బొత్స విమర్శించారు. ఇప్పటికే దాదాపు 10 వేల మంది శాశ్వత, కాంట్రాక్ట్ ఉద్యోగులను అన్యాయంగా తొలగించారని, ఇకనైనా బలవంతపు వీఆర్ఎస్ చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 'ఎల్జీ పాలిమర్స్' తరహాలో కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని, ఈ విషయంలో వైసీపీ రాజీలేని పోరాటం చేస్తుందని తేల్చి చెప్పారు. అలాగే, బాధితులను పరామర్శించేందుకు జగన్ రేపు విశాఖలో పర్యటిస్తారని వెల్లడించారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నగరంలోని కింగ్ జార్జ్ ఆస్పత్రి (కేజీహెచ్)లో చికిత్స పొందుతున్న బాధితులను వైఎస్సార్‌సీపీ నేతలు పరామర్శించారు. వారిలో పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కె.కె రాజు, ఇతర ముఖ్య నాయకులతో కలిసి శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ఉన్నారు. ఆ తర్వాత బొత్స సత??యనారాయణ అక్కడే మీడియాతో మాట్లాడారు.ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోవడం బాధాకరమని బొత్స సతయనారాయణ అన్నారు. పరిహారంపై బాధిత కుటుంబాలది గొంతెమ్మ కోరిక కాదని చెప్పారు. బాధితుల డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించాలని బొత్స సత్యనారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆరోపించారు. స్టీల్ ?ప్లాంట్ ప్రైవేటీకరణకు కూటమి సర్కారు కుట్రలు చేస్తోందని చెప్పారు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగులను తొలగించడం ముమ్మాటికీ తప్పేనని అన్నారు. కార్మికుల సంక్షేమం ప్రభుత్వానికి పట్టదా? అని నిలదీశారు. స్టీల్ ప్లాంట్ ప్రమాదం వెనుక కుట్ర కోణం దాగుందని, సంస్థ ప్రైవేటీకరణ కుట్రల వల్లే స్టీల్ ప్లాంట్‌లో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆ విధంగా కార్మికుల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని బొత్స ఫైర్ అయ్యారు.

# వైసీపీ విష ప్రచారాలను రైతులు నమ్మొద్దు.. దుష్ప్రచారం చేస్తే జైలుకే

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మామిడి కొనుగోళ్లు, పల్ప్ పరిశ్రమలకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా వేదికల్లో అసత్యాలు ప్రచారం చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. రైతుల్లో అయోమయం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనే కుట్రలో భాగంగానే ఈ తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వైసీపీ మరోసారి తన నీచమైన, దిగజారుడు రాజకీయాలకు తెరలేపిందని మంత్రి విమర్శించారు. రైతుల సంక్షేమం వంటి సున్నితమైన అంశాలను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం అత్యంత బాధ్యతారాహిత్యమని అన్నారు. ప్రజల్లో గందరగోళం సృష్టించడం, ప్రభుత్వంపై బురదజల్లడం, అబద్ధాలను నిజాలుగా చిత్రీకరించడం వైసీపీకి అలవాటుగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఎవరు ఎంత దుష్ప్రచారం చేసినా ప్రభుత్వం రైతుల పక్షానే నిలుస్తుంది. ఆధారాలు లేకుండా అబద్ధాలు సృష్టించి వాట్సాప్ గ్రూపుల్లో, సోషల్ మీడియాలో వైరల్ చేస్తే సహించేది లేదు. అలాంటి వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తాం అని మంత్రి హెచ్చరించారు. గత ఏడాది మామిడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. రైతులకు నష్టం జరగకుండా తీసుకున్న చర్యల వల్ల వేలాది మంది రైతులకు ఊరట లభించిందన్నారు. ఈ ఏడాది కూడా మామిడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా, కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేలా, పరిశ్రమలతో సమన్వయం ఉండేలా అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. రైతుల పేరుతో రాజకీయాలు చేసే వైసీపీ నేతలు, సోషల్ మీడియా ముఠాలు అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. రైతుల సంక్షేమంపై ప్రభుత్వానికి పూర్తి నిబద్ధత ఉందని, వారి ప్రయోజనాలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మామిడి రైతులు ఎవరూ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, ఏ సమస్య ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.అవసరం ఉందన్నారు. న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూట్ క్లబ్‌లో నాడు జరిగిన 'ఇండియా' కూటమి సమావేశంలో రాహుల్ గాంధీ 15 నిమిషాల సేపు ప్రసంగించారు. గత లోక్‌సభ ఎన్నికలను ప్రస్తావిస్తూ, బీజేపీని ఓడించడం కష్టమేమీ కాదని, అయితే అంతర్గత కుమ్ములాటతోనే మనకు మనం బలహీనమవుతున్నాయనే విషయాన్ని విపక్షాలు గుర్తించాలని సూచించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 303 సీట్లు సాధించినప్పటికీ ఆ తర్వాత జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లో 240 సీట్లకే పరిమితమైంది.

# 12 ఏళ్ల ప్రధాని శ్రీ మోడీ నాయకత్వంలో నవ భారతం

రంగాల్లో అనూహ్యమైన, సానుకూలమైన, ప్రజోపకరమైన మార్పులు సంభవించాయని, ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా దేశ ఖ్యాతి ఇనుమడించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారంనాడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

సమర్ధ నాయకత్వం–ప్రజల విశ్వాసం

2014 లోక్ సభ ఎన్నికలకు ముందు కొన్నేళ్లుగా దేశంలో నెలకొన్న అస్తవ్యస్థ పరిస్థితుల వల్ల నైరాశ్యానికి గురై సమర్ధవంతమైన నాయకుని కోసం ఉవ్విళ్లూరిన ప్రజలు శ్రీ నరేంద్ర మోడీని స్పష్టమైన మెజారిటీతో ప్రధానిగా ఎన్నుకున్నారని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గుర్తు చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు వారు తనపట్ల ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సమర్ధ నాయకత్వం, సుపరిపాలన, సంస్కరణలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పటిష్ట అమలు ద్వారా మరో రెండు సార్లు ప్రధానిగా ఎన్నికవడం విశేషమని మంత్రి అన్నారు.10 కోట్లకు పైగా ఎల్పీజీ కనెక్షన్ల ద్వారా వంట చేసే మహిళల సమస్యల్ని పరిష్కరించడం మొదలుకొని అంతరిక్షంలో అద్భుత విజయాలు సాధించే దిశగా శ్రీ మోడీ నాయకత్వంలో నవ భారతం వడివడిగా అడుగులు వేసిందని, దేశ ఆర్థిక వ్యవస్థ మూడు రెట్లు విస్తరించిందని, ప్రపంచంలో దేశ ఖ్యాతి ఎంతగానో ఇనుమడించిందని మంత్రి వివరించారు. పలు రంగాల్లో సాంకేతిక విజ్ఞానానికి పెద్ద పీట వేస్తూ ప్రజోపయోగం కోసం పెను మార్పుల్ని తెచ్చారని, యుపిఐ ద్వారా 24,000 కోట్ల లావాదేవీలు అత్యంత సులభంగా జరగడం దీనికి నిదర్శనమని మంత్రి అన్నారు.రూ. 45 లక్షల కోట్ల మేర ప్రత్యక్ష నగదు బదిలీ(డిబిటి), 57 కోట్ల జన్ ధన్ అక్కౌంట్లు, భారీ స్థాయిలో ఉన్నత విద్యావైద్య సంస్థల విస్తరణ, రైతులకు పెట్టుబడి సాయం, భారీ స్థాయిలో పెట్టుబడుల ఆకర్షణ, దేశ వ్యాప్తంగా మౌలిక వసతుల విస్తరణ, జీయస్టీ ద్వారా పన్నుల సంస్కరణ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ వంటి ప్రభావంతమైన చర్యలు, నిర్ణయాల ద్వారా ప్రధాని శ్రీ మోడీ దేశ ప్రజలకు ప్రీతిపాత్రుడయ్యారని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అన్నారు. దేశ సరిహద్దుల్లో సాహసోపేతమైన సర్జికల్ దాడుల ద్వారా శత్రువుల గుండెల్లో ప్రధాని మోడీ భయాన్ని నింపి దేశ భద్రతకు భరోసానిచ్చారని, వామపక్ష హింసాత్మక చర్యల్ని అరికట్టి అంతర్గత రక్షణను ప్రధాని శ్రీ మోడీ పటిష్టం చేశారని మంత్రి వ్యాఖ్యానించారు. 'వికసిత్ భారత్' లక్ష్యంగా దేశాన్ని నడిపిస్తున్న ప్రధానిని శ్రీ నరేంద్ర దామోదర దాస్ భారత్ మోడీగా పిలుచుకోవడం సముచితంగా ఉంటుందని మంత్రి అన్నారు.కేంద్రమే రీయింబర్స్‌మెంట్ అందిస్తుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్త సేకరణలో దాదాపు 50 శాతం తెలంగాణ నుంచే జరిగినప్పటికీ.. కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు.రైతుల సమస్యలను పక్కనబెట్టి, వాస్తవాలను దాచిపెడుతూ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ఇదే క్రమంలో పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మూసి ప్రక్షాళన ప్రాజెక్టులు సీఎం రేవంత్ రెడ్డికి 'ఏటీఎం'లుగా మారాయని రాంచందర్ రావు సంచలన ఆరోపణలు చేశారు. తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని, కేవలం 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుకే తమ అభ్యంతరమని స్పష్టం చేశారు.

# పెరుగుతున్న ధరలతో సామాన్యుడి జీవనం కష్టసాధ్యం







**- ఆలూరులో వామపక్ష పార్టీల ఆందోళన**

**- ఇంధన, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై నిరసన**

**- అంబేద్కర్ సర్కిల్ వద్ద ధర్నా నిర్వహించిన సీపీఐ, సీపీఎం**

**ఆలూరు, జూన్ 09 (స్ఫూర్తి పత్రిక):** పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరల పెరుగుదలతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు కూడా రోజురోజుకూ పెరుగుతుండటంతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని వామపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి. పెరుగుతున్న ధరల నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆలూరు పట్టణంలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సర్కిల్ వద్ద ధర్నాకు దిగారు. ధరల పెరుగుదలపై నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ధర్నాను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ, ఇంధన ధరల పెరుగుదల ప్రభావం వ్యవసాయం, రవాణా, చిన్న వ్యాపారాలు, కార్మిక రంగం సహా అన్ని వర్గాలపై పడుతోందన్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెరగడంతో సరుకు రవాణా వ్యయాలు అధికమై, దాని ప్రభావం నేరుగా నిత్యావసర వస్తువుల ధరలపై పడుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులు, వ్యవసాయ కూలీలు, చిన్న వ్యాపారులు, ఉద్యోగులు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు పెరుగుతున్న ధరలు, మరోవైపు స్థిరమైన ఆదాయం లేకపోవడంతో కుటుంబాల నిర్వహణ కష్టతరంగా మారిందన్నారు. వంట గ్యాస్ ధరల పెరుగుదల మహిళలపై అదనపు భారం మోపుతోందని, సామాన్య కుటుంబాల నెలవారీ ఖర్చులు గణనీయంగా పెరిగిపోయాయని తెలిపారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుండగా, ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. ఇంధన ధరలను తగ్గించడంతో పాటు వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు స్పష్టమైన చర్యలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వాలు స్పందించకపోతే ఉద్యమాలను మరింత విస్తరించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ధరల పెరుగుదలపై తమ నిరసనను వ్యక్తం చేశారు.

# అధిక లోడుతో వెళ్తూ ట్రాక్టర్ బోల్తా






**- టైరు పేలడంతో నేమకల్--నగరడోన మధ్య ప్రమాదం**

**- రహదారిపై చెల్లాచెదురైన నాపరాళ్ల లోడు**

**చిప్పగిరి, జూన్ 09 (స్ఫూర్తి పత్రిక):** అధిక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ టైరు ఒక్కసారిగా పేలిపోవడంతో అదుపు తప్పి బోల్తాపడిన ఘటన చిప్పగిరి మండలంలోని నేమకల్--నగరడోన గ్రామాల మధ్య మంగళవారం చోటుచేసుకుంది. ప్రమాదంలో ట్రాక్టర్ ట్రాలీలో ఉన్న నాపరాళ్ల లోడు రహదారిపై చెల్లాచెదురుగా పడిపోగా, డ్రైవర్ స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల వివరాల ప్రకారం, అనంతపురం జిల్లా తాడిపత్రి ప్రాంతం నుంచి నాపరాళ్లను లోడ్ చేసుకుని ఆలూరు వైపు వస్తున్న ట్రాక్టర్ నేమకల్--నగరడోన గ్రామాల మధ్యకు చేరుకున్న సమయంలో వెనుక టైరు ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డుపక్కకు ఒరిగి బోల్తాపడింది. ప్రమాదం జరిగిన వెంటనే ట్రాలీలో ఉన్న నాపరాళ్ల లోడు మొత్తం రహదారిపై పడిపోవడంతో పలురాళ్లు ధ్వంసమయ్యాయి. భారీ శబ్దం వినిపించడంతో సమీప ప్రాంతాల ప్రజలు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటన సమయంలో ట్రాక్టర్ వెనుక ఇతర వాహనాలు లేకపోవడం, రహదారిపై పాదచారులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. అదే సమయంలో ఎదురుగా లేదా వెనుక నుంచి వాహనాలు వచ్చి ఉంటే ప్రమాద తీవ్రత మరింత ఎక్కువగా ఉండేదని అభిప్రాయపడ్డారు. ట్రాక్టర్ సామర్థ్యానికి మించి లోడు తరలించడం, అధిక బరువుతో ప్రయాణించడం వల్లే టైరు పేలి ప్రమాదం జరిగి ఉండొచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. రవాణా నిబంధనలు పాటించకుండా అధిక లోడుతో ప్రయాణించే వాహనాలపై సంబంధిత శాఖలు ప్రత్యేక నిఘా పెట్టాలని కోరుతున్నారు. ప్రమాదం కారణంగా కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనంతరం స్థానికులు, వాహనదారుల సహకారంతో రహదారిపై పడిన రాళ్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. అధిక లోడుతో వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని, రవాణా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

# రోడ్ల దుస్థితిపై డివైఎఫ్ఐ ఆందోళన హెచ్చరిక

**- గ్రామీణ లింక్ రోడ్ల నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలి**

**- మండల వ్యాప్తంగా రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయని ఆవేదన**



**దేవనకొండ, జూన్ 09 (స్ఫూర్తి పత్రిక):** దేవనకొండ మండలంలోని గ్రామీణ ప్రాంతాల లింక్ రోడ్లు తీవ్ర అధ్వాన స్థితికి చేరుకున్నాయని, ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు చేపట్టడం లేదని భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) మండల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పాడైపోయిన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టడంతో పాటు కొత్త రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మంగళవారం దేవనకొండ మండల కేంద్రంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు వై. మహేంద్ర, కార్యదర్శి కె. శ్రీనివాసులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి రోజురోజుకూ మరింత దారుణంగా మారుతోందన్నారు. ముఖ్యంగా ఈదులదేవరబండ--బేతపల్లి, కప్పట్రాళ్ల--నెల్లిబండ, కర్నూలు--బళ్లారి రహదారి నుంచి తెర్నేకల్, తెర్నేకల్--బెల్లందొడ్డి, కరివేముల--జిల్లేడు బుడకల వెంకటాపురం--బుర్రకుంట--గుడిమేరాల తదితర గ్రామాలకు వెళ్లే రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఈ రోడ్లకు ప్రభుత్వ అనుమతులు వచ్చాయని అధికారులు గతంలో చెప్పినప్పటికీ ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. గుంతలు, దెబ్బతిన్న రహదారుల కారణంగా విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలు సందర్భాల్లో డివైఎఫ్ఐ తరఫున అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ హామీలు తప్ప పనులు ప్రారంభం కాలేదని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి పనులు ప్రారంభించకపోతే దశలవారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ముందుగా సంబంధిత శాఖల అధికారులకు వినతిపత్రాలు అందజేయడం, అనంతరం కార్యాలయాల ఎదుట బైఠాయింపులు, నిరసనలు, యువతతో కలిసి కార్యాలయ ముట్టడి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల సమస్యతో పాటు తాగునీటి సమస్యలు కూడా తీవ్రంగా ఉన్నాయని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విస్తృత ఉద్యమ కార్యాచరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు కె. నాగేంద్ర, నాయకుడు బి. అనిల్ కుమార్, రైతు సంఘం మండల నాయకుడు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## విశాఖ స్టీల్ ప్లాంట్

# ప్రమాదం తీవ్ర విషాదకరం

**- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి: కప్పట్రాళ్ల బొజ్జమ్మ**

**- బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్ష**

**దేవనకొండ, జూన్ 09 (స్ఫూర్తి పత్రిక) :** విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు .మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఉండగా జరిగిన ఈ దుర్ఘటన ప్రతి ఒక్కరినీ కలచివేసిందన్నారు. కుటుంబాలకు ఆధారంగా ఉన్న కార్మికులు అకాల మరణం చెందడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన కార్మికులు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించి క్షతగాత్రులకు వైద్య సేవలు అందించడంతో పాటు సహాయక చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరిశ్రమల్లో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని బొజ్జమ్మ పేర్కొన్నారు. భద్రతా ప్రమాణాల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికుల ప్రాణ భద్రతే పరిశ్రమల ప్రధాన బాధ్యతగా ఉండాలని అన్నారు. ఇలాంటి విషాద ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా అన్ని పరిశ్రమల్లో భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు.

# మోదీదే ఈ శతాబ్ది!?

'ఈ శతాబ్దం నాది'... అని కలం చేతబట్టి మరీ గర్జించాడు మహాకవి శ్రీశ్రీ! సాహిత్య రంగంలో తనకు ఎదురులేదన్న ఆత్మవిశ్వాసంతో ఆయన ఈ సవాలు విసిరారు. ఈ మాటల్లో అతిశయోక్తికానీ, అహంకారం కానీ లేదని ఆయనను బాగా ఎరిగినవారు చెప్పేవారు. ఐదు దశాబ్దాల క్రితం శ్రీశ్రీ విసిరిన సవాలు ఇది! మళ్లీ ఇంత కాలానికి 'ఈ శతాబ్దం నాది' అని రాజకీయ రంగంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సవాలు విసురుతున్నారు. తనను కలిసిన రాజకీయ ప్రముఖుల వద్ద ప్రధాని ఈ మాటలు అన్నారట! మీ వంటి రాజకీయ నాయకులు మరో యాభై ఏళ్ల వరకు కనిపించరని తనను కలసిన ఒక ముఖ్యుడు అన్నప్పుడు 'పచ్చాస్ సాల్ నహీ... సౌ సాల్ తక్' అంటే, యాభై ఏళ్లు కాదు, వందేళ్ల వరకూ నా లాంటి వాడిని చూడరు అని ప్రధాని మోదీ అన్నారట. దేశ రాజకీయాల్లో తనకు ఉన్న పట్టు గురించి చెప్పడానికి ఆయన ఈ మాట అని ఉంటారు. ఈ మాటల్లో అతిశయోక్తి ఉందో లేదో తెలియదు. నిండైన ఆత్మవిశ్వాసంతో నరేంద్ర మోదీ ఈ మాట అని ఉంటారు. ఎందుకంటే, వర్తమాన రాజకీయాలలో ఆయనను ఢీకొనగల నాయకుడు కనిపించడం లేదు. రాజకీయాల్లో తన ప్రభావం వందేళ్లపాటు ఉంటుందని చెప్పడానికి మాత్రమే ఆయన పరిమితం కావడం లేదు. అందుకు అనుగుణంగా చర్యలు కూడా తీసుకుంటున్నారు. కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. ఈ క్రమంలో రాజకీయాలలో అనేక వ్యూహాత్మక మార్పులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టబోతున్నారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఆయన... మరో రెండు పర్యాయాలు ప్రధానమంత్రిగా ఉండాలని కూడా కోరుకుంటున్నారట! ప్రస్తుతం మోదీ వయసు 75 ఏళ్లకు పైబడింది. మరో రెండు పర్యాయాలు అంటే ఆయన వయసు 90 ఏళ్లకు చేరుకుంటుంది. దేశాన్ని సుదీర్ఘ కాలంపాటు పాలించిన ప్రధానమంత్రిగా చరిత్రలో నిలిచిపోవాలన్నది ఆయన అభిలాష అయివుండవచ్చు. ఆయన ఆకాంక్ష నెరవేరుతుందో లేదో ఇప్పుడే చెప్పలేంగానీ రాజకీయాలలో తనకు ఎదురులేకుండా చేసుకోవడానికి వీలుగా మాత్రం ప్రధానమంత్రి అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నారు. ఇందులో భాగంగా ఎప్పటి నుంచో చర్చలో ఉన్న జమిలి ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తున్నారు. 2029లో పార్లమెంటుతోపాటు వీలైనన్ని రాష్ట్రాల శాసనసభలకూ ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదాహరణకు తెలంగాణ విషయమే తీసుకుందాం! తెలంగాణ శాసనసభకు గడువు 2028 డిసెంబరుతో ముగుస్తుంది. అయితే, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాన్ని మరో ఆరు నెలలు పొడిగించి 2029లో ఎన్నికలు నిర్వహించేలా చట్ట సవరణ చేస్తారు. బహుశా ఈ విషయం తెలిసినట్టుగా ఉంది, అందుకే తాను ఆరు నెలలు అదనంగా ముఖ్యమంత్రిగా కొనసాగుతానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆ మధ్య అన్నారు. తమిళనాడు శాసనసభకు వచ్చే నెల ఎన్నికలు జరగబోతున్నాయి. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టబోతున్న చర్యలలో భాగంగా మూడేళ్ల కాలాన్ని పూర్తి చేసుకొనే తమిళనాడు వంటి రాష్ట్రాల శాసనసభలకు గడువు ముగియకపోయినా 2029లోనే ఎన్నికలు జరుపుతారు. మొత్తం మీద దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభలకు 2034లోగా జమిలి ఎన్నికలు నిర్వహించే విధంగా చట్టంలో మార్పులు చేయబోతున్నారు. జమిలి ఎన్నికల కోసం ప్రధాని మోదీ ఎందుకు ఇంతగా పట్టుపడుతున్నారంటే, కారణం లేకపోలేదు. పార్లమెంటుకు జరిగే ఎన్నికల్లో జాతీయ పార్టీలకు కొన్ని అనుకూలతలు ఉంటాయి. ఓటర్లు జాతీయ పార్టీల వైపు కొంత మొగ్గు చూపుతారు. తెలంగాణ విషయమే తీసుకుందాం! ఈ అనుకూలతలను దృష్టిలో పెట్టుకొనే ప్రాంతీయ పార్టీగా ఉన్న తమకు నష్టం జరగకూడదన్న ఉద్దేశంతో 2019లో జరగవలసిన అసెంబ్లీ ఎన్నికలను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరు నెలలు ముందుకు జరిపించుకున్నారు. ఫలితంగా 2018లోనే అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. జాతీయ స్థాయి ఎన్నికల్లో జాతీయ పార్టీలకు తప్పనిసరిగా అనుకూలతలు ఉంటాయని చెప్పడానికి 2024లో ?తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ఆరు నెలల ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా అవతరించగా, బీజేపీకి ఎనిమిది అసెంబ్లీ స్థానాలే లభించాయి. అదే పార్టీ ఆరు నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు గెలుచుకోగలిగింది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదు. దీన్నిబట్టి 2029లో జమిలి ఎన్నికలు జరిపితే ప్రధాన పోటీ కాంగ్రెస్--బీజేపీ మధ్యే కేంద్రీకృతమయ్యే అవకాశముంది. ప్రజలు గంపగుత్తగా మొగ్గు చూపితే తప్ప బీఆర్ఎస్ జాతీయ పార్టీలను ఎదుర్కొనే పరిస్థితి ఉండకపోవచ్చు. బహుశా ఈ కారణంగానే తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చి తమది జాతీయ పార్టీ అని కేసీఆర్ ప్రకటించి ఉండవచ్చు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంతరంగం ప్రాంతీయ పార్టీలకు వ్యతిరేకం. దేశంలో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉండకూడదని, జాతీయ పార్టీలు మాత్రమే ఉండాలని మోదీ తలపోస్తుంటారట! ఈ నేపథ్యంలోనే, 'జమిలి ఎన్నికలకు సహకరించండి, మరో రెండు పర్యాయాలు నేనే ప్రధానమంత్రిగా ఉంటా. ఆ తర్వాత కాలం కలసి వస్తే కాంగ్రెస్ అధికారంలోకి రావొచ్చు, బీజేపీ--కాంగ్రెస్ పార్టీలు మాత్రమే మిగులుతాయి' అని ప్రధానమంత్రి తనను కలసిన కాంగ్రెస్ ముఖ్యుల వద్ద కూడా అన్నారట! దక్షిణాది రాష్ట్రాలను మినహాయిస్తే, మిగతా రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు బలహీనపడుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ ఒక్కటే బలంగా ఉంది. బిహార్‌లో ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌తో రాజీనామా చేయిస్తున్నందున అక్కడ జేడీయూ కూడా బలహీనపడవచ్చు. ఎన్నికల తర్వాత నితీశ్‌తో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయించాలన్నది ఎన్నికలకు ముందే కుదుర్చుకున్న అవగాహన. వయోభారం, అనారోగ్యం కారణంగా ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోవడానికి నితీశ్ కూడా అంగీకరించారు. అయితే, ఈ పరిణామాన్ని దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా జాతీయ రాజకీయాల్లోకి వెళతారని, ఉపప్రధాని అవుతారని ప్రచారం చేశారు. లోకేశ్ ముఖ్యమంత్రి అవుతారని కూడా ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాల్లో వాస్తవం లేదని తేలిపోతోంది. జమిలి ఎన్నికల వల్ల జాతీయ పార్టీలకు కలిగే లాభాలను గుర్తించడం వల్లనే కేసీఆర్ అండ్ కో వచ్చే ఎన్నికల్లో బీజేపీతో పొత్తుకు ప్రయత్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీకి పెద్దగా బలం లేకపోయినా పొత్తులు పెట్టుకొని కూటమిగా పోటీ చేసి గత ఎన్నికల్లో స్వీప్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌తో పోల్చితే తెలంగాణలో బీజేపీ పటిష్ఠంగా ఉంది. సొంతంగా అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తోంది. ప్రస్తుతానికి బీజేపీతో పోల్చితే బీఆర్ఎస్ బలంగా ఉంది. అయితే ఆ పార్టీ అధినేత కేసీఆర్‌ను అనారోగ్య సమస్యలు వేధిస్తుండటం పార్టీ శ్రేణులను కలవరానికి గురి చేస్తోంది. ఈ కారణంగానే వచ్చే ఎన్నికల్లో బీజేపీతో పొత్తుపై ఆశలు పెంచుకుంటున్నారు. పొత్తులకు సంబంధించి బీఆర్ఎస్ నుంచి ఎన్ని ప్రతిపాదనలు వస్తున్నప్పటికీ బీజేపీ అగ్రనాయకత్వం మాత్రం గుంభనంగా ఉంటోంది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో రాజకీయ సమీకరణలు ఎలా ఉంటాయో వేచి చూడాలి. జమిలి ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ పనిలో పనిగా వచ్చే ఎన్నికల నాటికి పార్లమెంటు స్థానాల సంఖ్య పెంచడంతోపాటు మహిళలకు మూడోవంతు రిజర్వేషన్లు కల్పించే దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నారు. పార్లమెంటు స్థానాల సంఖ్యను 33 శాతం వరకు పెంచబోతున్నారు. జనాభా ప్రాతిపదికన ఈ ప్రతిపాదనను అమలు చేస్తారా లేదా అన్నది ఇంకా స్పష్టం కాలేదు. జనాభా ప్రాతిపదికన సీట్ల సంఖ్యను పెంచడాన్ని దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలలో జనాభా పెరుగుదల తక్కువగా ఉంటోంది. జనాభా ప్రాతిపదికన అయితే పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందన్న అభిప్రాయం ఉంది. ఇప్పటికే జాతీయ రాజకీయాలను ఉత్తరాది రాష్ట్రాలే ప్రభావితం చేస్తున్నాయి. ఈ కారణంగా జనాభా ప్రాతిపదికను దక్షిణాది రాష్ట్రాలు బలంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు అన్ని రాష్ట్రాలలో 33శాతం వంతున లోక్‌సభ సీట్లను పెంచే అవకాశముంది. అదే జరిగితే తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 17 స్థానాలు 22 వరకు పెరిగే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో 25 నుంచి 33కు పెరగవచ్చు. తెలంగాణలో హైదరాబాద్ మహానగరం, దాని చుట్టుపక్కలే జనాభా కేంద్రీకృతం అయింది. అందువల్ల లోక్‌సభ సీట్లు పెరిగితే అవన్నీ హైదరాబాద్‌లోనే ఉంటాయి. హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గాలను విడగొట్టి సంఖ్య పెంచుతారు. ఇవి కాకుండా వరంగల్, హనుమకొండలో మరొక స్థానం పెరగవచ్చునని చెబుతున్నారు. పార్లమెంటు స్థానాలతోపాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో శాసనసభ స్థానాలను కూడా పెంచబోతున్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఈ రెండు రాష్ట్రాలలో అసెంబ్లీ సీట్లు పెరగబోతున్నాయి. తెలంగాణలో ప్రస్తుతం 119గా ఉన్న అసెంబ్లీ సీట్లు 150 కావొచ్చునని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 175గా ఉన్న సీట్లను 225కు పెంచుతారని అంచనాలు ఉన్నాయి. ఓటర్ల సమగ్ర జాబితా సవరణ తర్వాత జనాభా లెక్కలు పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల సంఖ్యను పెంచుతారు. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరగబోతున్నందున అది అధికారంలో ఉన్న పార్టీలకు ఎంతో కొంత లాభిస్తుంది. 2009 ఎన్నికలకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ నియోజకవర్గాలను పునర్ వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా చేసిన మ్యాజిక్ వల్లనే వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ ఎన్నికల్లో బొటాబొటీ మెజారిటీతో గెలిచారంటారు. అప్పట్లో ప్రతిపక్షమైన తెలుగుదేశం బలంగా ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలను చీలికలు పేలికలు చేయడం ద్వారా ఆ పార్టీ విజయావకాశాలను రాజశేఖరరెడ్డి దెబ్బతీశారని అంటారు. తెలుగుదేశం బలంగా ఉన్న నియోజకవర్గాలలోని కొన్ని ప్రాంతాలను ఇతర నియోజకవర్గాలలో కలిపారు. ఇప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కూటమి పార్టీలు కూడా ఈ దిశగానే చర్యలు తీసుకొనే అవకాశం ఉంది. అసెంబ్లీ నియోజకవర్గాలంటూ పెరిగితే తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ మహానగరంలోనే ఎక్కువగా పెరుగుతాయి. ఈ కారణంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు కూడా ఇందులో భాగమే. హైదరాబాద్ మహానగర పాలక సంస్థను ఇప్పటికే మూడుగా విభజించారు. నియోజకవర్గాల సంఖ్య పెరిగి జమిలి ఎన్నికలు జరిగితే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలకు అదనపు ప్రయోజనం చేకూరుతుందనడంలో సందేహం లేదు. ఈ పరిణామాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొనే బీజేపీకి స్నేహ హస్తం చాపాలని బీఆర్ఎస్ తహతహలాడుతోంది. తెలంగాణలో కాంగ్రెస్‌కు ఉపయోగపడే విధంగా ప్రధాని మోదీ ఎందుకు వ్యవహరిస్తారన్న సందేహం రావడం సహజం. జాతీయ పార్టీలకు చెందిన జాతీయ నాయకులకు లోక్‌సభ సీట్లు గెలుచుకోవడం ముఖ్యం. కేంద్రంలో అధికారంలోకి రావడానికే వారు ప్రాధాన్యం ఇస్తారు. ఈ క్రమంలో ఒకటి రెండు రాష్ట్రాలలో అధికారం రాకపోయినా పట్టించుకోరు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా ఇదే విధంగా వ్యవహరించింది. జమిలి ఎన్నికలు జరిగితే తెలంగాణలోనే కాదు-- దేశవ్యాప్తంగా బీజేపీకి ప్రయోజనం చేకూరుతుంది. జమిలి ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై కూడా పడుతుంది. అంతంత మాత్రంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు బీజేపీతో పొత్తు పెట్టుకోక తప్పని పరిస్థితులు ఏర్పడే అవకాశముంది. బీజేపీ ప్రధాన భాగస్వామిగా అవతరిస్తుంది. తమిళనాడునే ఉదాహరణగా తీసుకుందాం. అక్కడ బీజేపీ బలం అంతంత మాత్రమే. అయితే అంతో ఇంతో బలంగా ఉన్న అన్నాడీఎంకే అక్కడ బీజేపీకి ఉపగ్రహంగా మారిపోయింది. కూటమిపై బీజేపీ పెత్తనమే నడుస్తోంది. తెలంగాణలో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నప్పటికీ బీజేపీ ఆధిపత్యమే కొనసాగుతుంది. సీట్ల పంపిణీలో కూడా ఈ ఆధిపత్యం కొనసాగుతుంది. ఇన్ని రకాల ప్రయోజనాలు ఉన్నందునే ప్రధాని మోదీ జమిలి ఎన్నికల పట్ల అంత ఆసక్తి చూపుతున్నారు. కాలక్రమంలో ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయడం, బీజేపీని అజేయ శక్తిగా నిలపడం అనే రెండు లక్ష్యాలతో జమిలి ఎన్నికలకు ప్రధాని శ్రీకారం చుడుతున్నారు. ఇక మహిళా రిజర్వేషన్ల విషయానికి వద్దాం! చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు ఉండాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. గతంలో రాజకీయ పార్టీలు ఈ మేరకు హామీ ఇవ్వడం మినహా చట్టం చేయడానికి చొరవ తీసుకోలేదు.

# దక్షిణాదికి ముందుంది ముప్పు!

సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఎదురైన పరాభవాలు ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీకి కూడా అనుభవంలోకి వస్తున్నాయా?కేంద్ర పెద్దలు మితిమీరిన విశ్వాసంతో వ్యవహరించడం వల్ల గతంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించిన మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా శుక్రవారంనాడు లోక్‌సభలో వీగిపోయింది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ఏదో ఒక మ్యాజిక్ చేయకపోతారా అని ఎన్డీయే ఎంపీలు ఆశపడ్డారు. అంతకు మించి వారికి ఏమీ తెలియదు.డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుల విషయంలో అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వ పెద్దలు తమ నిబద్ధతను వివరించి ఉండాల్సింది. అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెరుగుతాయని చెప్పి ఆ మేరకు బిల్లులో మార్పులు చేసి ఉండవలసింది.అన్నీ సాధించుకోగలిగిన మోదీ-షా ద్వయం ఇప్పుడెందుకు వైఫల్యం చెందారు? అని ప్రశ్నించుకుంటే, మితిమీరిన ఆత్మవిశ్వాసమే కారణం అన్న సమాధానం లభిస్తుంది.క్షవరం అయితే గానీ వివరం తెలియదు అని అంటారు. ఈ విషయంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ మినహాయింపు కాదు. వరుస విజయాల రుచి మరిగిన పార్టీలు మితిమీరిన ఆత్మవిశ్వాసంతో తప్పటడుగులు వేస్తుంటాయి. దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఎదురైన పరాభవాలు ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీకి కూడా అనుభవంలోకి వస్తున్నాయా? రాజ్యాంగ సవరణ బిల్లుల ఆమోదానికి పార్లమెంటులో తగిన బలం లేకపోయినా డీలిమిటేషన్ బిల్లుతో మహిళా రిజర్వేషన్ బిల్లును జోడించిన ఎన్డీయే ప్రభుత్వానికి శుక్రవారంనాడు లోక్‌సభలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు లోక్‌సభ, శాసనసభ సీట్లను 50 శాతం వరకు పెంచి 2029లో జమిలి ఎన్నికలకు శ్రీకారం చుట్టాలని ప్రధాని మోదీ తలపోశారు. తన హయాంలోనే ఇవన్నీ జరుగుతాయని ప్రధానమంత్రి వివిధ సందర్భాలలో అనధికారికంగా చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో వరుస విజయాలతో జోరు మీదున్న బీజేపీ, ఈ విషయంలోనూ విజయం సాధిస్తుందని రాజకీయ విశ్లేషకులూ భావించారు. అయితే ఎక్కడో లెక్కలు తప్పాయి. ఆరంభంలోనే కేంద్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. ఉద్దేశాలు మంచివే అయినా వాటి సాధనకు ప్రతిపక్షాల సహకారం అవసరం అని గుర్తించి ఉంటే బీజేపీకి ఈ పరిస్థితి ఎదురై ఉండేది కాదేమో! కేంద్ర పెద్దలు మితిమీరిన విశ్వాసంతో వ్యవహరించడం వల్ల గతంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించిన మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా శుక్రవారంనాడు లోక్‌సభలో వీగిపోయింది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ఏదో ఒక మ్యాజిక్ చేయకపోతారా అని ఎన్డీయే ఎంపీలు ఆశపడ్డారు. అంతకు మించి వారికి ఏమీ తెలియదు. ప్రధాని మోదీ శక్తియుక్తులపై వారికి ఉన్న ధీమా వల్ల రాజ్యాంగ సవరణ బిల్లులకు అవసరమైన మద్దతును ఎలా సమకూర్చుకోబోతున్నారు? అని ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కూడా ప్రశ్నించలేదు. పేరుకు ఎన్డీయే కూటమి అయినా అక్కడ సమష్టి నిర్ణయాలకు తావు లేదు.విషయం ఏదైనా ప్రధాని మోదీ అనుకున్నదే జరుగుతోంది. దేశ రాజకీయాల్లోనే ఆయన ఇప్పుడు తిరుగులేని శక్తిగా ఉన్నందున స్వపక్షం గానీ, మిత్రపక్షాలు గానీ ప్రశ్నించే సాహసం చేయడంలేదు. డీలిమిటేషన్ బిల్లులో అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెరుగుతాయని పేర్కొనలేదు. జనాభా ప్రాతిపదికన అని మాత్రమే బిల్లులో ప్రస్తావించారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని ప్రచారం జరిగింది. కేంద్ర ప్రభుత్వంలో కీలక భాగస్వామి అని అందరూ భావిస్తున్న తెలుగుదేశం పార్టీకి కూడా సదరు బిల్లులో ఏముందో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రులకు ఫోన్లు చేసి అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెంచబోతున్న విషయం తెలుసుకున్నారు. నిజానికి 50 శాతం సీట్లు పెంచడం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. ఈ కారణంగా నిరసనలు సద్దుమణిగాయి. అయితే సభలో అవసరమైన మెజారిటీ లేనప్పుడు ఏకాభిప్రాయ సాధన ద్వారా బిల్లులకు ఆమోదం పొందడం ఆనవాయితీగా వస్తోంది. డీలిమిటేషన్‌కు రాజ్యాంగ సవరణ అవసరం అయినప్పుడు దానిపై అన్ని రాజకీయ పార్టీలనూ సంప్రదించి ఉండవలసింది. మహిళా రిజర్వేషన్ బిల్లును దానికి జోడించడం ద్వారా మద్దతు ఇవ్వక తప్పని పరిస్థితి ఇండియా కూటమికి కల్పించవచ్చునని కేంద్ర పెద్దలు తలపోసి ఉంటారు. ఈ కారణంగానే ఏకపక్షంగా వ్యవహరించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుల విషయంలో అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వ పెద్దలు తమ నిబద్ధతను వివరించి ఉండాల్సింది. అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెరుగుతాయని చెప్పి ఆ మేరకు బిల్లులో మార్పులు చేసి ఉండవలసింది. కారణం తెలియదు గానీ, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశం కూడా జరగలేదు. భారతీయ జనతా పార్టీ ఎంపీలకు కూడా ఏం జరగబోతున్నదో తెలియలేదు. అంతా మోదీ--షాలు చూసుకుంటారని వారు భావించారు. రాజ్యాంగ సవరణ బిల్లులను ఏకాభిప్రాయంతో ఆమోదింపజేసుకోవాలి. లేని పక్షంలో సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ సమకూర్చుకోవాలి. ఈ రెండూ జరగకపోవడం వల్ల మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్ బిల్లు కూడా వీగిపోయింది. ఇది కేంద్ర ప్రభుత్వానికి తొలి ఓటమి. ఇంకా చెప్పాలంటే ఇదొక అపశకునం. ఈ టర్మ్‌లోనే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు డీలిమిటేషన్ చేసి 2029లో జమిలి ఎన్నికలకు శ్రీకారం చుట్టాలన్న ప్రధాని మోదీ సంకల్పం ఇప్పుడు ప్రశ్నార్థకం అయింది. ఈ పరిణామం ప్రతిపక్షాల విజయమా? అధికార కూటమి అపజయమా? అన్నది పక్కనపెడితే ప్రధాని మోదీ తలపోసిన మూడు అంశాలు వాంఛనీయమే. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రయత్నాలు ఎప్పటి నుంచో జరుగుతున్నాయి. డీలిమిటేషన్ కోసం కూడా రాజకీయ పార్టీలు ఎదురుచూస్తున్నాయి. సీట్ల సంఖ్య పెరగాలని కోరుకుంటున్నాయి. జమిలి ఎన్నికలు కూడా దేశానికి అవసరమే. ఇందులో ప్రధాని మోదీకి రాజకీయ స్వార్థం ఉందా? అంటే ఉండవచ్చు.ఏ రాజకీయ పార్టీ అయినా స్వీయ రాజకీయ ప్రయోజనాలను వద్దనుకోదు కదా? అయితే ఇప్పటివరకు అనుకున్నవి అన్నీ సాధించుకోగలిగిన మోదీ--షా ద్వయం ఇప్పుడెందుకు వైఫల్యం చెందారు? అని ప్రశ్నించుకుంటే, మితిమీరిన ఆత్మవిశ్వాసమే కారణం అన్న సమాధానం లభిస్తుంది. రాజకీయంగా ఇప్పటివరకు వారి పాచికలన్నీ పారాయి. రాజ్యసభలో తగిన సంఖ్యా బలం లేకపోయినా అనేక బిల్లులకు ఆమోదం పొందగలిగారు. ఇప్పుడు రాజ్యాంగ సవరణ బిల్లుల విషయంలోనే అనూహ్యంగా ఎదురుదెబ్బ తగిలింది. స్వపక్షంలోనే కాకుండా భాగస్వామ్య పక్షాలలో కూడా వారిరువురి ప్రతిష్ఠకు ఇదొక మచ్చగా నిలుస్తుంది. ఇంతకూ ఈ పరిస్థితి ఎందుకు ఎదురైంది అని ప్రశ్నించుకుంటే, జాతీయ స్థాయిలో కూడా ఏకపక్ష నిర్ణయాలకు దారులు వేయడమే కారణం అని తెలుస్తోంది. రాజకీయ పార్టీలలో వ్యక్తి ఆరాధన పెరిగిపోతున్నది. వ్యక్తి ఆరాధన కారణంగానే కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుత దుస్థితి దాపురించింది. సమష్టి నిర్ణయాలకు తావు లేకుండా, భిన్నాభిప్రాయాలను ప్రోత్సహించకుండా ఆ కుటుంబం అనుకున్నదే ఫైనల్ అన్నట్టుగా పార్టీ నడిచింది. ఫలితంగా కాంగ్రెస్ బలహీనపడుతూ వచ్చింది. భారతీయ జనతా పార్టీలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉండేది. సమష్టి నాయకత్వం ఉండేది. పార్టీని సరైన మార్గంలో నడిపించడం కోసం ఆరెస్సెస్ వంటి సంస్థలు ఉండనే ఉన్నాయి. అయితే నరేంద్ర మోదీ, అమిత్ షా ప్రాబల్యం పెరగడం మొదలయ్యాక బీజేపీలో కూడా పరిస్థితులు మారిపోయాయి. కాంగ్రెస్ బాటలోనే వ్యక్తి ఆరాధన మొదలైంది. పార్టీని మించి ప్రధాని మోదీ ఎదిగిపోయారు. ఆయన అనుకున్నదే పార్టీ నిర్ణయంగా చెలామణి అవుతూ వస్తోంది. నంబర్ వన్, నంబర్ టూ తర్వాత ఆ పార్టీలో ఎవరికీ ప్రాధాన్యం లేదన్న అభిప్రాయం సర్వత్రా వ్యాపించింది. ఇందుకు అనుగుణంగా పార్టీపరంగానూ, ప్రభుత్వపరంగానూ నిర్ణయాలన్నీ వారిద్దరి కనుసన్నల్లోనే జరుగుతూ వచ్చాయి. పార్టీ వ్యవస్థ, ప్రభుత్వ వ్యవస్థ కూడా ఇందుకు అలవాటు పడిపోయాయి. ఏ ఎన్నిక జరిగినా పార్టీని గెలిపించే బాధ్యతను వారిరువురే చేపట్టారు. ఫలితంగా సొంతంగా ఆలోచించడం అనే ప్రక్రియకు బీజేపీ నాయకులు స్వస్తి చెప్పారు. మంచైనా చెడైనా ప్రధాని మోదీయే చూసుకుంటారులే అనే అభిప్రాయానికి వచ్చారు. ఈ కారణంగానే డీలిమిటేషన్ వంటి రాజ్యాంగ సవరణ బిల్లుకు అవసరమైన మద్దతు ఎలా సమకూర్చుకోబోతున్నారని స్వపక్షంవారు గానీ, మిత్రపక్షాలు గానీ ప్రశ్నించలేదు. ప్రధాని మోదీ చెబుతున్నారు కనుక డీలిమిటేషన్ జరిగితే చట్టసభల్లో సీట్లు పెరుగుతాయని, మహిళలకు రిజర్వేషన్లు వస్తాయని, 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని అందరూ నమ్మేశారు. ప్రతిపక్షాల సహకారం లేకుండా ఇదెలా సాధ్యం? అన్న సందేహం ఒక్కరికి కూడా రాలేదు. ప్రధాని మోదీ అనుకుంటే చేసి తీరుతారు అన్న భరోసా ఏర్పడటంతో జమిలి ఎన్నికలకు కూడా రాజకీయ పార్టీలు సిద్ధపడిపోయాయి. ఈ నేపథ్యంలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడం ఎన్డీయేకు షాకింగ్ పరిణామం.సమష్టి నాయకత్వం లేకపోయినా సమష్టి నిర్ణయాలన్నా ఉండాలి. అలా జరగనప్పుడు ఫలితాలు ఇలాగే ఉంటాయి. ఇప్పుడు ఈ పరిస్థితిని మోదీ--షాలు ఎలా అధిగమిస్తారో చూడాలి. చట్టసభలలో తగిన సంఖ్యా బలం లేని సందర్భాలలో గతంలో ప్రభుత్వాలు ప్రతిపక్షాల సహకారం తీసుకొనేవి. తమ లక్ష్యాలను వివరించి నచ్చజెప్పేవి. కేంద్ర ప్రభుత్వానికి తాజా పరిణామం ఒకరకంగా అవమానమే. ప్రధాని మోదీ భావిస్తున్నట్టు మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్, జమిలి ఎన్నికలకు రంగం సిద్ధం కావాలంటే ప్రతిపక్షాల సహకారం తీసుకోవలసిందే. డీలిమిటేషన్ ఇప్పుడు జరగని పక్షంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నట్టుగా 2026 జనాభా ప్రాతిపదికనే తర్వాత డీలిమిటేషన్ జరుగుతుంది. అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గిపోతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలు 35 సీట్ల వరకు కోల్పోయే ప్రమాదం ఉంది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బిహార్ రాష్ట్రాల సీట్లు అధికంగా పెరుగుతాయి. ఇలా జరిగితే డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించిన దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు తమ గొయ్యి తామే తీసుకున్నట్టు అవుతుంది. ప్రస్తుత బిల్లు ఆమోదం పొందివుంటే ఈ నష్టం తప్పి ఉండేది. ఉత్తరాదిన సీట్లు అదనంగా పెరగడం భారతీయ జనతా పార్టీకి లాభం అన్నది విస్మరించకూడదు. అన్ని రాష్ట్రాలలో ఒకే తీరుగా 50 శాతం సీట్లు పెరిగితే ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదు. దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పార్టీలు ఇప్పటికైనా చొరవ తీసుకొని 50 శాతం సీట్లు అదనంగా పొందడానికి అవసరమైన మద్దతును కేంద్రానికి ఇవ్వడం మంచిది. భారతీయ జనతా పార్టీ కూడా ప్రస్తుత ధోరణికి స్వస్తి చెప్పి ప్రతిపక్షాలకు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి నచ్చజెప్పే ప్రయత్నం చేయాలి. ఏకాభిప్రాయ సాధనకు ప్రయత్నించడం ద్వారా రాజ్యాంగ సవరణ బిల్లులకు ఆమోదం పొందడానికి కృషి చేయాలి. పార్లమెంటు పరిష్కరించవలసిన ఈ సమస్యకు వీధుల్లో ఆందోళన చేయడం వల్ల పరిష్కారం లభించదు. ప్రతిపక్షాలను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టడం వల్ల సమస్య ఏ మాత్రం పరిష్కారం కాదు.ఏ పార్టీలో అయినా ఏక వ్యక్తి ఆధిపత్యం వల్ల అనర్థాలే అనుభవంలోకి వస్తాయి. తెలుగునాట ప్రధాన రాజకీయ పార్టీలు కూడా ఇందుకు మినహాయింపు కాదు. ప్రాంతీయ పార్టీల ఆవిర్భావం తర్వాత రాజకీయాలలో వ్యక్తి ఆరాధన పెరిగింది. తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసిన ఎన్టీఆర్‌ను పార్టీ శ్రేణులు కర్త, కర్మ, క్రియగా భావించేవారు. ఆయన కూడా నాతో పుట్టిన పార్టీ నాతోనే పోతుంది అనేవారు. అనేక సందర్భాలలో ఆయన ఏకపక్ష నిర్ణయాలు తీసుకొనేవారు. అవన్నీ పార్టీకి నష్టం చేశాయి. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొంతకాలం పాటు ఐఏఎస్ అధికారి యూబీ రాఘవేంద్రరావు ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. ఆయన ఉన్నంతవరకు ఎన్టీఆర్ తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా చాకచక్యంగా నిలువరించేవారు. దురదృష్టవశాత్తు విజయవాడలో మార్నింగ్ వాక్‌కు వెళ్లిన ఆయన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆ తర్వాత ఎన్టీఆర్‌కు తగిన సలహాలు సూచనలు ఇవ్వగలిగిన అధికారి లభించలేదు. ఈ నేపథ్యంలోనే మంత్రి మండలి సమావేశం వివరాలు లీక్ చేస్తున్నారని చెప్పి 31 మంది మంత్రులను ఎన్టీఆర్ ఒక్క కలం పోటుతో తొలగించారు. ఆ తర్వాత రెండు మూడు వారాల పాటు క్యాబినెట్ లేకుండా ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నడిపారు. దీనిపై ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడింది. ఎన్టీఆర్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు నిర్ధారణకు వచ్చారు.

# కర్నూలు రేంజ్ డీఐజీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సీఐలు

- ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచన

- శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని పిలుపు



**కర్నూలు, జూన్ 09 (స్ఫూర్తి పత్రిక):** కర్నూలు రేంజ్ పరిధిలో ఇటీవల సబ్ ఇన్‌స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తూ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన పోలీసు అధికారులు మంగళవారం కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఐజీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పదోన్నతి పొందిన అధికారులను ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డీఐజీ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ, పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడం మాత్రమే కాదని, బాధ్యతలు కూడా పెరుగుతాయని అన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పోలీసు శాఖపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా ప్రతి అధికారి కర్తవ్యనిర్వహణలో నిబద్ధత కనబరచాలని తెలిపారు.ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూనే చట్టబద్ధంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించడంలో మరింత చొరవ చూపాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో స్పందనతో వ్యవహరించడం ద్వారా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.నేటి పరిస్థితుల్లో పోలీసులపై ప్రజల అంచనాలు పెరుగుతున్నాయని, అందుకు అనుగుణంగా సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. ప్రతి పోలీసు అధికారి ప్రజల భద్రత, చట్ట పరిరక్షణ విషయంలో రాజీ పడకుండా విధులు నిర్వర్తించాలని తెలిపారు.కర్నూలు రేంజ్‌లో ఎస్ఐల నుంచి సీఐలుగా పదోన్నతి పొందిన ఎ.పి. శ్రీనివాసులు, జీవన్ రెడ్డి, ముత్యాల శ్రీనివాసులు, ధనుంజయ, తిమ్మయ్య, లక్ష్మీనారాయణ, హనుమంతయ్య, లలిత డీఐజీని కలిసిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా నూతన సీఐలు డీఐజీ కోయ ప్రవీణ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు. పదోన్నతిని ప్రజాసేవకు మరింత అవకాశంగా భావించి పోలీసు శాఖ గౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గించాలి: వామపక్షాల డిమాండ్




- దేవనకొండ బస్టాండ్ వద్ద వామపక్షాల రాస్తారోకో

- ధరల పెరుగుదలతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన

**దేవనకొండ, జూన్ 09 (స్ఫూర్తి పత్రిక):** పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం దేవనకొండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. వామపక్ష పార్టీల రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సీఐటీయూ మండల కార్యదర్శి ఎం. అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే. మద్దిలేటి శెట్టి, సీపీఎం జిల్లా నాయకుడు బి. వీరశేఖర్, సీపీఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంధన ధరల పెరుగుదల ప్రభావం నేరుగా నిత్యావసర వస్తువుల ధరలపై పడుతోందని అన్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెరగడంతో రవాణా వ్యయాలు అధికమై, మార్కెట్‌లో వస్తువుల ధరలు కూడా పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. దీంతో రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, ఉద్యోగులు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.ఇంధన ధరల పెంపుతో పాటు వంట గ్యాస్ ధరలు కూడా పెరగడం వల్ల గృహిణులపై అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న జీవన వ్యయంతో సామాన్య కుటుంబాల నెలవారీ ఖర్చులు గణనీయంగా పెరిగిపోయాయని పేర్కొన్నారు.ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఇంధనాలు, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజల జీవన ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని కోరారు.రాస్తారోకో కారణంగా కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, అనంతరం కార్యక్రమం శాంతియుతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు మహబూబ్ బాషా, యూసుఫ్ బాషా, బజారే తిమ్మప్ప, హరిచంద్ర, జహంగీర్, నరసింహుడు, నగేష్, రఘు, ఎర్రిస్వామి, రామాంజి, మహాదేవ్, వీరాంజనేయులు, పెద్ద రంగన్న, దొడ్డప్ప, మహేంద్ర, నాగేంద్ర, అనిల్ కుమార్, రవీంద్ర, రంగస్వామి, రంగన్న, శేఖర్, రంగడు, బలరాముడు, లాలు సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లలో నాణ్యమైన భోజనం అందించాలి





- ప్రజలతో కలిసి భోజనం చేసిన టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి

- ఆలూరు అన్న క్యాంటీన్‌లో ఆకస్మిక తనిఖీ

- భోజన నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



**ఆలూరు, జూన్ 09 (స్ఫూర్తి పత్రిక):** పేదలు, కార్మికులు, సామాన్య ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లలో సేవల నాణ్యత మరింత మెరుగుపడాలని ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి అన్నారు. మంగళవారం ఆలూరు పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను ఆమె ఆకస్మికంగా సందర్శించి అక్కడి నిర్వహణ, భోజన నాణ్యత, పరిశుభ్రత ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా క్యాంటీన్‌లో వడ్డిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించిన వైకుంఠం జ్యోతి, భోజనం చేసేందుకు వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రత, సేవలపై వివరాలు సేకరించారు. అనంతరం ప్రజలతో కలిసి భోజనం చేస్తూ వారి సమస్యలు, సూచనలను ఓర్పుగా విన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లు అనేక మంది పేదలు, కార్మికులు, వృద్ధులు, రోజువారీ కూలీలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. అలాంటి కేంద్రాల్లో ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు అందించే భోజనం పరిశుభ్రంగా, పోషక విలువలతో ఉండేలా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా సహించబోమని హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు నిజంగా అర్హులకు చేరుతున్నాయా లేదా అన్న అంశాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన మెరుగుదల చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.అన్న క్యాంటీన్లు కేవలం భోజనం అందించే కేంద్రాలు మాత్రమే కాకుండా సామాన్య ప్రజలకు భరోసానిచ్చే సేవా కేంద్రాలుగా మారాలని ఆమె ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అన్న క్యాంటీన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫొటో: ఆలూరు అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్న టీడీపీ ఇన్‌చార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool | Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com